# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గుడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ మంగళవారం, 12 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 98 పేజీలు 09 వెల : 6/-


## చిరుమర్తికి నోటీసులు



**మాజీ అదనపు ఎస్‌పి తిరుపతన్నతో ఫోన్ కాంటాక్ట్ ఉండటంతోనే!**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు మొదటి సారి ఓ రాజకీయ నేతకు నోటీసులు జారీ చేశారు. ఇప్పటి వరకూ అధికారులను మాత్రమే విచారించిన దర్యాప్తు బృందం తొలి సారి బిఆర్ఎస్ నేత, నకరేకల్ మాజీ ఎంఎల్ఎ చిరుమర్తి లింగయ్యకు నోటీసులు పంపారు. సోమవారం విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపంగా సోమవారం మధ్యాహ్నం 2.30కి హాజరవుతానని ముందుగా వెల్లడించారు. కానీ అనారోగ్యంగా ఉందని ఈనెల 14న విచారణకు హాజరవుతానని దర్యాప్తు అధికారి అయిన జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరికి సమాచారం ఇచ్చారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ నలుగురు నిందితులైన ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావులను గతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా నలుగురి నిందితుల ఫోన్లను ఎఫ్ఎస్ఎల్‌కి పంపించి విశ్లేషించారు. అక్కడి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా నిందితులు తరచూ పలువురు ప్రముఖులతో ఫోన్ కాల్ మాట్లాడినట్లు గుర్తించారు. కాంగ్రెస్ పార్టీలో కోమటిరెడ్డి అనుచరునిగా ఉండే లింగయ్య తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పుడు ఆయనకు సాక్షిగా నోటీసులు జారీ చేశారా? లేకపోతే నిందితుడిగానా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. పోన్ ట్యాపింగ్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవస్థీకృతంగా జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం మారగానే ట్యాపింగ్ చేసిన పరికరాలన్నీ ధ్వం సం చేశారని గుర్తించి కేసులు పెట్టారు. ఈ క్రమంలో అరెస్టు అయిన పోలీసు అధికారులు ఇంకా జైలులోనే ఉన్నారు. ఎ1గా ఉన్న ఇంట లిజెన్స్ మాజీ ఓఎస్‌డి ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. కేసు నమోదు కాక ముందే వైద్య చికిత్స కోసం వెళ్లిపోయిన ఆయన ఇప్పటి వరకూ తిరిగి రాలేదు. ఆయన కోసం పోలీసులు చాలా ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది.

మిగతా 9లో..

## రైతులను ఇబ్బందిపెట్టే వ్యాపారులపై ఎస్మా

- రైతుల నుంచి పంట కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే సహించేది లేదు
- ధాన్యం కొనుగోలు, తరలింపు వెంటవెంటనే జరగాలి
- ఎక్కడ జాప్యం జరిగినా వ్యాపారులదే బాధ్యత
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్మా (ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెన్స్ యాక్ట్) చట్టం కింద చర్యలు తీసుకోవాల ని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదులు రావడంతో ఆయన స్పందించారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులతో సోమవారం ఆయన మాట్లాడారు. రైతుల పంట కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే సహించేంది లేదని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రైతులను గందరగోళానికి గురి చేయటం, వేధించటం వంటి ఘటనలపై కఠినం గా వ్యవహారించాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల ను ఇబ్బంది పెట్టవద్దని, ధాన్యం కొనుగోళ్లు, తరలింపు వెంట వెంటనే జరగాలని, ఎక్కడైనా జాప్యం జరిగితే వ్యాపారులదే బాధ్యత అని సిఎం హెచ్చరించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సిఎం సూచించారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లపై అంతగా దృష్టి సారించకపోవ డం, కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతలు లేకపోవడం వల్ల అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. నిబంధనల సాకుతో నిర్వాహకు లు, మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని రైతులు వాపోతున్నారన్నారు. మరోవైపు ధాన్యం తరలించేందుకు కావల్సిన గోనె సంచుల కొరత, తూకం ఆలస్యంగా వేయడం,ధాన్యం తీసుకెళ్లేందుకు వాహనాలు లేకపోవడం వం టి కారణాలు రైతులకు కష్టాలు తెచ్చిపెడుతున్నాయని సిఎం తెలిపారు.

## కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

**త్వరలో కొత్త రవాణా పాలసీ : ఎంవీఐలకు నియామక పత్రాలందజేతలో సీఎం రేవంత్‌రెడ్డి**

ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి, ప్రజాసమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి సలహాలు, సూచనలివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో కొత్తగా ఎంపికైన మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లకు (ఏఎంవీఐ) సీఎం నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 నెలల్లో తెలంగాణ ఏదో కోల్పోయిందంటూ ఫాంహౌస్‌లో ఉన్న ఓ పెద్ద మనిషి ఏదేదో మాట్లాడుతున్నారని కేసీఆర్‌నుద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారే తప్ప తెలంగాణ ప్రజలు కోల్పోయిందేంలేదని అన్నారు. "నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు, రైతులు రైతు రుణమాఫీతో రుణ విముక్తు లయ్యారు. కోటి 5 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో లబ్ధి పొందారు. నష్టాల్లో కూరుకున్న ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది. 49 లక్షలా 90 వేల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగించు కుంటున్నాయి. రూ.500కే ఆడబిడ్డలు వంటగ్యాస్ సిలిండర్ అందుకోగలు గు తున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోగలుగుతున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు.

## ఫార్మా రణం

**అధికారులపై బాధిత రైతుల ఆగ్రహం**

**ఫార్మా కంపెనీ ఏర్పాటుపై తీవ్ర నిరసన**

**ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులకు చుక్కెదురు**

**వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి**

**పలు వాహనాలు ధ్వంసం**

**లగచర్లలో ఘటన..గ్రామంలో భారీ బందోబస్తు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ముఖ్యమంత్రి నియోజకవర్గంలో 'ఫార్మా' రగడ రాజుకుంది. ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. అధికారుల వాహనాలను ధ్వంసం చేశారు. కాడ అధికారి వెంకట్‌రెడ్డికి తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హక్కింపేట్, రోటిబండ ప్రాంతాల్లో ఫార్మా విలేజీ ఏర్పాటుకు మూడు వేల ఎకరాలను సేకరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రైతులను ఒప్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే రైతులు తమ భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. ఫార్మా కంపెనీ వద్దని, తమ భూములు ఇవ్వబోమని అనేక రోజులుగా ఆయా గ్రామాల రైతులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటి బండ తండా రైతులతో లగచర్ల, హకీంపేట్ గ్రామాల మధ్యలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కొడంగల్ తహసీల్దార్ విజరుకుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి బాధిత గ్రామాల రైతులు హాజరుకాలేదు. ఊర్లకు దూరంగా సమావేశం నిర్వహించడంతో తాము రాలేమని బాధిత రైతులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఫార్మా భూ బాధితుడు సురేష్.. అభిప్రాయ సేకరణ చేపడుతున్న ప్రాంతానికి వెళ్లి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు.. రైతులు ఇక్కడికి వచ్చే పరిస్థితి లేదని, అధికారులే లగచర్లకు వచ్చి ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని కోరారు. దీనికి అధికారులు అంగీకరించి గ్రామానికి రాగా.. అప్పటికే అక్కడ ఆగ్రహంతో ఉన్న బాధిత రైతులు 'కలెక్టర్ గో బ్యాక్.. ఫార్మా కంపెనీ రద్దు చేయాలి.. మాకు న్యాయం చేయాలి.. మా భూములు ఇచ్చేది లేదు' అంటూ నినాదాలు చేస్తూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దాంతో కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా రైతులు ససేమిరా అన్నారు. ఈ క్రమంలోనే రైతులంతా అధికారులపై దాడికి పాల్పడ్డారు. కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.. వెంటనే వాహనాల్లో కూర్చొని అక్కడి నుంచి వెళ్లిపోగా.. రైతులు వారిని వెంబడించి రాళ్లతో వారి వాహనాలను ధ్వంసం చేశారు. సమావేశం సమయంలో ఒక మహిళ వెనుక నుంచి వచ్చి కలెక్టర్ భుజంపై కొట్టినట్టు తెలిసింది. అక్కడే ఉన్న కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై మూకుమ్మడి దాడి చేశారు. అతని చొక్కా చింపడమే కాకుండా దాడి చేయడంతో ఆయన అక్కడే స్పృహ తప్పి పడిపోయారు. అక్కడున్న కొంతమంది జర్నలిస్టులు ఆయనకు నీళ్లు తాగించారు. తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అయితే బాధిత రైతులు అక్కడితో ఆగకుండా అధికారుల వాహనాలపై కూడా తీవ్ర స్థాయిలో దాడికి పాల్పడ్డారు. అధికారుల వాహనాలు, కార్లపై రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. దాంతో పలు వాహనాల అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇదిలా ఉంటే, ఘటన సమయంలో పోలీసు యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణ సభ దగ్గరే ఉన్నా అధికారులపై దాడిని కట్టడి చేయలేకపోయారు. ఈ ఘటన నేపథ్యంలో లగచర్ల గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత రైతులు మళ్లీ ఇలాంటి దాడికి పాల్పడకుండా.. గ్రామంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అమృత్ టెండర్లపై విచారణ జరపండి



**అర్హత లేకున్నా సీఎం బావమరిదికి కట్టబెట్టారు**

**శోధా కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు**

**ముఖ్యమంత్రి రేవంత్‌పై చర్యలు తీసుకోండి**

**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు కేటీఆర్ ఫిర్యాదు**

**ఇప్పుడే ఢిల్లీలో దిగా.. అప్పుడే వణికిపోతే ఎలా?**

**మంత్రులను ఉద్దేశించి 'ఎక్స్'లో వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ : తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రూ.8,888 కోట్ల విలువైన అమృత్ పథకం టెండర్లలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం బీఆర్ఎస్ బృందంతో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' అనే నిబంధనను ఉల్లంఘించి సీఎం రేవంత్‌రెడ్డి తన బావమరిది సుజన్‌రెడ్డికి చెందిన శోధా కంపెనీకి రూ.1,137 కోట్ల విలువైన పనులను అప్పగించారని ఫిర్యాదులో కేటీఆర్ తెలిపారు. ఏమాత్రం అనుభవం, అర్హత లేని సంస్థకు పనులు అప్పగించడం ద్వారా ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. గతంలో 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' నిబంధనను ఉల్లంఘించిన సందర్భాల్లో ప్రజాప్రతినిధులపై వేటు పడిందని గుర్తు చేశారు. ఝూర□ండ్ సీఎం హేమంత్ సోరెన్ గనుల కేటాయింపు, బిహారిలాల్ దోబ్రే వర్సెస్ రోషన్ లాల్ దోబ్రే కేసు (1983), ది శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు వర్సెస్ వైరిచెర్ల ప్రదీప్ కుమార్ దేవ్ కేసు (2005), ది జయాబచ్చన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2001), దివ్య ప్రకాష్ వర్సెస్ కులతార్ చంద్ రాణా (2003) కేసులను ఉదాహరణలుగా కేటీఆర్ ప్రస్తావించారు. 2014లో సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రాకు హరియాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం భూములు కేటాయించిందని, కర్ణాటక ముడా స్కాంలో సీఎం తన భార్యకు భూములు కేటాయించారని, అలాగే రేవంత్‌రెడ్డి అమృత్ టెండర్లలో తన బావమరిదికి మేలు చేశారని ఆరోపించారు. అమృత్ టెండర్ల అవినీతిపై పారదర్శకంగా విచారణ జరిపించాలని, అక్రమాలు నిజమని తేలితే టెండర్లను రద్దు చేసి, సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, కేసుల నుంచి తప్పించుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ పర్యటన అంటూ మంత్రులు చేసిన ఆరోపణలపై 'ఎక్స్'లో స్పందిస్తూ, "జస్ట్ ఢిల్లీలో ల్యాండ్ అయ్యా. ఇప్పటికే హైదరాబాద్‌లో ప్రకంపనలు వస్తున్నాయని విన్నా. అప్పుడే వణికిపోతే ఎలా?" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరం (కలెక్టరేట్)లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. 11 ఏళ్ల విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి నాగూరావు, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ/భీంగల్

భీంగల్ లోని లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరిపై లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం పద్మగంగ వీరయ్య చారిటబుల్ ట్రస్ట్ భీమ్ గల్, శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం - పల్లికొండ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, పద్మ జగదీశ్వర్, బోగా రాఘవంద్ర, కొప్పుల నర్సయ్య, బుమేశ్వర్, ప్రభాకర్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్కార్ విజయానంద్ కు జెసిఐ అలుమ్ని క్లబ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జిల్కర్ విజయానంద్ జె సి ఐ అల్యూమ్ని క్లబ్ ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్ ఆద్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన జోన్ కాన్ఫరెన్స్ లో నిజామాబాదుకు చెందిన జిల్కార్ విజయానంద్ కు జోన్ ఉత్తమ సభ్యుడిగా పురస్కారం దక్కింది. 2024 సంవత్సరంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలతో పాటు జోన్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ జోన్ చైర్మన్ జి. వి. ఎన్. రాజు, జెసిఐ జాతీయ ప్రతినిధులు సునీల్ కుమార్ రుమాళ్ళ, వినయ్ మెహతా, మనోజ్ టక్కర్ చేతుల మీదుగా విజయానంద్ కు ఈ ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ అధికారులు నవీన్ చవల, డీవీఎస్పీ గుప్త, రాజేశ్వర్, శీతల్, శ్రీపూజ, జేసీఐ ఇందూర్ పూర్వాధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, జిల్కర్ లావణ్య పాల్గొన్నారు.

## ప్రజావాణికి 70 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ పీ. శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆడుతూ.. పాడుతూ చదువుకునే విధానంలో విద్య ఉండాలి

**ఒత్తిడి, నిర్బంధ, బట్టి విధానంలో ఉండకూడదు**

**ఆ విధానాలు అవలంబించడం కోసమే బాలోత్సవం**

**బాలోత్సవం ప్రతినిధి నర్రా రామారావు**

**రెండు రోజులపాటు ప్రెసిడెంట్ స్కూల్ వేదికగా బాలోత్సవం**

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్న ఉద్యమ నేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసించే విధానాలు అవలంబించడం కోసమే ఈ బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక, బాలోత్సవం ప్రతినిధి నర్ర రామారావు అన్నారు. ఈనెల 12, 13 తేదీలలో మోపాల్ మండల కేంద్రంలోని ప్రెసిడెన్సి స్కూల్లో రెండు రోజులపాటు నిర్వహించనున్న బాలోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక, మల్లు స్వరాజ్యం ట్రస్ట్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సుమారు 3000 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొంటున్నారని తెలిపారు. మోపాల్ మండలంలోని ప్రెసిడెన్సి స్కూల్ వేదికగా రెండు రోజులపాటు ఈ బాలోత్సవం కార్యక్రమం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి ముందస్తుగానే ఒక వెబ్సైట్ ను క్రియేట్ చేసి అన్ని పాఠశాలలకు పంపించామన్నారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి సహకారంతో నిష్ణాతులైన సుమారు 35 మంది ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమం పై శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణలో వారికి జాయ్ ఆఫ్ లర్నింగ్ విధానంలో గణిత శాస్త్రం, సైన్స్ టాయ్స్, మెరికల్ సైన్స్, క్లోజప్ సైన్స్ అంశాలపై విద్యార్థులకు బోధించాల్సిన పద్ధతులను ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ నిర్వహణ కోసం నిధుల ఆవశ్యకత ఉన్నప్పటికీ విద్యార్థులకు చదువు ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో, ఒత్తిడి విధానం, బట్టి విధానం, నిర్బంధ విద్యా విధానం కాకుండా చదువు పట్ల ఆసక్తి, మక్కువను కలిగించే పద్ధతులను అవలంబించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో బహుమతులను సైతం అందజేయనున్నామని తెలిపారు. ఈ నిర్వహణ కోసం పలువురు స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. దానికి తోడుగా ప్రెసిడెంట్ స్కూల్ యాజమాన్యం ఈ బాలోత్సవానికి వేదికగా అంగీకరించి సహకరించడం అభినందనీయం అన్నారు. అయితే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం సమాజంలోని అనేక రకాల రుగ్మతలు, అవినీతి అక్రమాలు, వాతావరణం లో మార్పులు, రాజ్యాంగ ఉల్లంఘన, సెల్ ఫోన్లకు అలవాటు పడటం, మౌన సంస్కృతి, ఓట్లు అమ్ముకునే పరిస్థితి వంటి అనేక రుగ్మతల నిర్మూలనకు కేవలం తరగతి గదే మూలం అనే వాస్తవాలను విద్యార్థులకు తెలియజేయాలనే అంశాలతో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పై అంశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ బాలోత్సవ ప్రారంభోత్సవానికి ఉద్యమ జేఏసీ నాయకుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రముఖులు సైతం హాజరవుతారని వివరించారు. రెండు రోజులపాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ నిర్వహణ బృందం కె. రామ్మోహన్ రావు, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, ప్రెసిడెన్సీ స్కూల్ ప్రిన్సిపల్ పవన్ కుమార్, కోయేడి నర్సింలు, ప్రమోద్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 2 లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ప్రకటించాలి





**నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4వేలు వెంటనే అమలు చేయాలి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**సెంట్రల్ లైబ్రరీలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు వెంటనే ప్రకటించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థులకు శ్రీ ధన్ పాల్ లక్ష్మీభాయ్, విఠల్ గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దాదాపు రెండు వందల మందికి ఉచిత మధ్యాహ్న భోజనం సౌకర్యాన్ని కల్పిస్తూ నిరంతర ప్రక్రియగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అని, నిరుద్యోగులు అంత ఏకమై ఆనాడు తెలంగాణ వస్తే తమ కొలువులు మనకు వస్తాయి అని కొట్లాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని అన్నారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపి, నిరుద్యోగులను ఉరితాళ్లకు ఎలాడాల్సిన పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ప్రకటించిన యువ డిక్లరేషన్ లో ఉన్న హామీలన్నీ అమలు చేయాలన్నారు. ఏడాది లోపు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అన్నారని, ఏడాది పూర్తి కావొస్తుందని గుర్తు చేస్తూ వెంటనే రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న అన్ని ఖాళీలను పూర్తి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా నిరుద్యోగ భృతి రూ.4 వేల హామీని అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. లేని పక్షంలో నిరుద్యోగుల తరుపున ఉద్యమం చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేద విద్యార్థులకు తన ట్రస్ట్ ద్వారా సేవలు అందించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, గొప్ప ప్రయోజకులై తల్లితండ్రులకు, ఇందూర్ జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, ఎల్లప్పుడూ తమ ట్రస్ట్, బిజెపి పార్టీ అండగా ఉంటుందని, యువతలో నిరుద్యోగ వ్యవస్థను తగ్గించడం కోసం తన వంతుగా ఆరు నెలలకు ఒకసారి బిగ్ జాబ్ మేళా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ అంత రెడ్డి రాజా రెడ్డి, బీజేపీ నాయకులు శివునూరి భాస్కర్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ భవన్ లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ లో భారత మొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ఎజాజ్ ఆధ్వర్యంలో జయంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జావిద్ అక్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమంలో గాంధీజీకి తోడుగా ఉన్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర అనంతరం దేశానికి మొదటి విద్యా శాఖ మంత్రిగా ఉండి విద్యార్థులకు ఉన్నత విద్య అందే విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాడని, ఆయన వివక్షకు వ్యతిరేకుడని అందరూ కలిసి ఉండాలని కోరుకునే వాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఖుద్దూస్, మాజీ డిప్యూటీ మేయర్ ఫహీం, ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ ఈసా, ఆరిఫ్, అతీక్ ఖాన్, జాఫర్, జఫర్, ముజాహిద్ ఖాన్, రఫిక్, అసాద్, అబ్దుల్ వహీద్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మేథో పరమైన వైకల్యం గల బాలల సర్వే

**స్నేహ సొసైటీ దివ్యాంగ పాఠశాలలో ఎన్ఐఈపిఐడి బృందం**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మేథో పరమైన వైకల్యం కలిగిన వ్యక్తుల సాధికారత నిమిత్తం జాతీయ సంస్థ (ఎన్ ఐ ఈ పి ఐ డి) సికింద్రాబాద్ వారి సౌజన్యంతో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ లోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో చదువుకునే మేథో పరమైన వైకల్యం గల బాలల సర్వే నిర్వహించారు. మేథో వరమైన వైకల్యం కలిగిన వ్యక్తుల సాధికారత నిమిత్తం జాతీయ సంస్థ కేంద్ర ప్రభుత్వ సంస్థ అని, ఇది మేథో వైకల్యం గల బాలల సాధికారత కొరకు పని చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం మేథో వైకల్యం గల బాలల తల్లిదండ్రులతో సర్వే నిర్వహిస్తుందన్నారు. సర్వే ప్రధాన ఉద్దేశం మేథో పరమైన వైకల్యం గల పిల్లలు అధికంగా పుట్టడానికి గల కారణాలను తెలుసుకొని వారికి ప్రభుత్వం జోక్యం, ప్రమేయం చేసుకొని అవసరమైన చర్యలు తీసుకోవడానికి స్వచ్ఛంద సంస్థలలో చదువుకునే మేథో పరమైన విద్యార్థుల సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగుల పాఠశాలలో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులతో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో జీ. సురేష్, సిమి గుప్తా, పరిశోధన అధికారులు, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను పునరుద్ధరించాలి





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో శిధిలావస్థకు చేరిన ప్రాచీన ఆలయాలను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు. పట్టణంలోని బురుడు గల్లీ లో గల ఏనుగు మైసమ్మ, వేయి కళ్ల పోచమ్మ ఆలయాలు శిధిలావస్థకు చేరాయి. ఈ ఆలయాల వద్ద భక్తులు నిత్యం పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. పట్టణ అభివృద్ధి కమిటీ చొరవ చూపి ఆలయాల పునరుద్ధరణకు ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-11-2024


# దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి





**రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్. రమణ్ రెడ్డి**

**కలెక్టరేట్ లో రెవెన్యూ ఉద్యోగుల నిరసన**

**అడిషనల్ కిరణ్ కుమార్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కలెక్టర్ తహసిల్దార్ ఇతర అధికారులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నిజామాబాద్ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్. రమణ్ రెడ్డి డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ నిజామాబాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో రెవెన్యూ ఉద్యోగులు సోమవారం సాయంత్రం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగుల పైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు. దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కలెక్టర్ సీసీ మహేశ్, ఆయా విభాగాల పర్యవేక్షకులు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని బాలుర, బాలికల డిగ్రీ కళాశాలకు సొంత భవనాలను నిర్మించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిచ్పల్లి మండల కేంద్రంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గన్ పూర్ గ్రామపంచాయతీ నుంచి రైల్వే స్టేషన్ వరకు విద్యార్థుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కనికరం చూపని కాంగ్రెస్ రేవంత్ వైఖరిని ఖండించారు. రియంబర్స్మెంట్ రాక, ఫీజులు కట్టే స్తోమత లేక ఉన్నత చదువులకు ఇబ్బందుల దృష్ట్యా కొందరు పేరెంట్స్ అప్పులు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారన్నారు. మెజారిటీ నిరుపేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం విద్యార్థులపై సర్కారుకు వున్న వివక్షకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మెస్ చార్జీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేక ప్రభుత్వ హాస్టళ్ళ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, తక్షణమే పాత బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిచ్పల్లి మండల కేంద్రంలోని బాలుర, బాలికల కళాశాల వసతిగృహాలకు, డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, రాజేష్, నాయకులు సృజన్, రాజేశ్వర్, బన్నీ, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:




సైబర్ నేరాలు అధికం అవుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ విషయమై విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. సోమవారం వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక పోలీసులు విద్యార్థులకు సైబర్ నేరాలు, డయల్ 100 ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ... సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి పోసపోవద్దని, ఎవరైనా బ్యాంకు అకౌంట్, ఆధార్, పాన్ కార్డు, ఓటీపీ వంటి వివరాలు అడిగినట్లయితే వారికి ఎలాంటి వివరాలు తెలపకూడదని, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 100 కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల భారిన పడకుండా ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు డ్రైవింగ్ చేసే సమయంలో సీట్ బెల్ట్ ధరించి వాహనం నడుపాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సై రాజు, పోలీస్ కానిస్టేబుల్స్ ఏలియా, రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహ్మద్ అలీ ఖాన్‌కు 'మహబూబ్ హుస్సేన్ జిగర్ లైఫ్ టైం అచీవ్మెంట్' అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఉర్దూ జర్నలిజంలో నిజామాబాద్ జిల్లాకు అరుదైన గౌరవం లభించింది. ప్రతి ఏడాది అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని అందించే మహబూబ్ హుస్సేన్ జిగర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ఈ ఏడాది సీనియర్ జర్నలిస్టు అహ్మద్ అలీ ఖాన్ కు దక్కింది. హైదరాబాదులోని రవీంద్రభారతిలో స్వాతంత్ర సమరయోధుడు, పండితుడు అబుల్ కలాం ఆజాద్ 133వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలను అందించే వ్యక్తులను అవార్డులతో సత్కరిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన వివిధ ఉర్దూ పత్రికల్లో తన సేవలను అందించిన సీనియర్ జర్నలిస్టు అహ్మద్ అలీ ఖాన్ కు ఎంతో ప్రతిష్టాత్మకమైన మహబూబ్ హుస్సేన్ జిగర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును సోమవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

**కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలి**

**వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



దేశ వ్యాప్తంగా ఓబీసీ కులాల జనాభా, చట్ట సభలలో బీసీ రిజర్వేషన్లు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి పార్టీ 2025 లో చేపట్టబోయే జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే చేయడం యావత్ తెలంగాణ ప్రజలు హర్షించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెపుతున్నారని అన్నారు. కుల గణనలో బీసీ కులాల ప్రజలు, యువకులు, ఉద్యోగస్తులు, మేధావులు, బీసీ కుల సంఘ నాయకులు కుల గణన సర్వేలో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలందరూ ఎన్యుమిలేటర్లకు సహకరించాలని కోరారు. కుల గణన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా 139 బీసీ కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమ తమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికి వచ్చే ఎన్యూమిలెటర్లకు సమగ్ర కులాల వివరాలు అందజేయాలని కోరారు. కుల జనగణన జరిగితే బిజెపి పార్టీలోని ఆధిపత్య కులాలకు చెందిన నాయకుల గ్లోబల్ ప్రచారాన్ని తిప్పి కొట్టి, హిందూ సహజ ఐక్యత దెబ్బ తినకుండా హిందూ ప్రజల ఐక్యత చాటాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ ప్రజల జనాభా లెక్కలు లెక్కించి, వారి స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించి వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇస్తుంటే హిందూ సమాజం యొక్క ఐక్యత దెబ్బతింటుందని అనడం సిగ్గు చేటని, దీనిపై కేంద్ర, రాష్ట్ర బీజేపీ నాయకులు ఆలోచించాలని హితువు పలికారు. అసెంబ్లీలో పార్లమెంటులో ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాలలో నిలబడిన బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేయడం లేదా అని బిజెపి పార్టీని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణనకు ఆటంకాలు సృష్టించే ఆధిపత్య కులాల శక్తుల పట్ల బీసీ కులాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 10 సంవత్సరాలు ఫామ్ హౌస్ లో పడుకున్న రాజకీయ అజ్ఞాతవాసి బిఆర్ఎస్ ప్రతిపక్ష నేత కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కుటుంబ పాలన నడిపి, లక్షల కోట్లు కొల్లగొట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ సమాజంలో దాదాపు 93% ఉన్న బహుజనులు 65% పైగా ఉన్న బీసీ కులాల కుల గణన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే పది సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకుండా ఫామ్ హౌస్ లో మొద్దు నిద్రపోతున్న కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా అనర్హుడు అని అన్నారు. సమగ్ర కుల గణనను వ్యతిరేకిస్తున్న బీజేపీని బీసీ కులాల ప్రజలు నిలదీయాలని, 2014 కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణనకు డిమాండ్ చేసిన బీజేపీ పార్లమెంటులో ఆందోళన చేసింది. అధికారంలోకి వచ్చాక కుల గణన కాదు కదా 15% ఉన్న అగ్రకులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారు. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన బీజేపీ, బీసీ కుల గణనకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను సమర్థిస్తున్నది. మరి బీజేపీ దేశవ్యాప్త కుల గణను ఎందుకు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలను ప్రశ్నించడం లేదని తెలంగాణ ప్రజలు, బీసీ ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కైన రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# హత్య యత్నం కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఓ వ్యక్తిని హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ సోమవారం బోధన్ కోర్టులో అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ తీర్పు చెప్పారు. 2021వ సంవత్సరంలో శక్కర్ నగర్ లో సయ్యద్ అజ్గర్ అనే వ్యక్తిపై సతీష్, జావిద్ లు కల్లు సీసాతో హత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తులపై 2021 మే31వ తేదీన భాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించారు.న్యాయమూర్తి అజయ్ కుమార్ కేసు పూర్వాపరాలు పరిశీలించి సాక్ష్యాధారాలతో నిరూపణ కావడంతో సతీష్,జావిద్ లకు ఐదేళ్ల కఠిన కారగార శిక్ష,100రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

# గోడకూలి ఇద్దరు మృతి

కోళ్లఫారం గోడకూలి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనలో మరో ఇద్దరు తీవ్రగాయపడ్డారు. ఈ సంఘటన మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, కామారం గిరిజన తండాలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నారాయణ గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి కామారం తండా పంచాయతీలో కోళ్లఫారం నిర్మాణంలో జార[illegible]ండ్ రాష్ట్రం, బాస్నా గ్రామం గంజ్ వలస కూలీలు పనులు చేస్తున్నారు. సోమవారం గోడకూలింది. కూలిన సిమెంట్ ఇటుకలు యువకులపై పడడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన తహసిల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని, పక్కాగా వివరాలు సేకరించాలని మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆదేశించారు. సోమవారం రావినూతల, గార్లపాడు, లక్ష్మీపురం, తూటికుంట్ల గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో మండల వ్యాప్తంగా 16378 ఇళ్లకు స్టిక్కర్ వేసి గుర్తించి,144 ఎన్యుమరేటర్ బ్లాకులుగా విభజించడం జరిగిందని,110 మంది ఎన్యుమరేటర్స్ తో పాటు,9 మంది సూపర్వైజర్లు ఈ సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన సమాచారం ఇస్తే భవిష్యత్తులో వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వివరాలన్నీ ప్రతిరోజూ సాయంత్రం 6 గం. తెలియజేయాలని సర్వే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వివిఎస్ శాస్త్రి ఆర్ఐ జి లక్ష్మణ్ ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి



**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగు చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు సూచించారు. సోమవారం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ ఈద శిరీష, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజు, నాంపల్లి యాదగిరి, బీసీ విభాగం నాయకులు మెరుగు రాజాలు గౌడ్, మహిళా సంఘాల సభ్యులు మామిండ్ల రజిత, ఒగ్గుల మాధవి, మెరుగు రజిత, గజ్జెల్లి జ్యోతి, దుబ్బ కవిత, గడ్డం రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-11-2024)MADK_times of varha main (13-2).qxd 11/12/2024 9:26 AM Page 4



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక



## మురుగు నీరు నిల్వతో పొంచి ఉన్న ముప్పు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



మండల కేంద్రం చంద్రుగొండలోని జూలూరుపాడు రోడ్డు డ్రైనేజీ లో మురుగునీరు నిల్వతో దుర్గంధం వెదజల్లుతుంది. రోడ్డు కిరువైపులా డ్రైన్ ల నిర్మాణానికి ప్రభుత్వం రూ 3.12 కోట్లు నిధులు మంజూరు చేసింది. అయితే కొంతమంది వ్యాపారులు గృహ సముదాయాలున్న వారు తమకు జరుగుతున్న నష్టంకు పరిహారం ఇచ్చిన తర్వాతే డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని కోర్టును ఆశ్రయించారు. అయితే అభ్యంతరం లేని చోట డ్రైన్ల నిర్మాణం పనులు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిభా విద్యాలయం వరకు ఓవైపు డ్రై నిర్మాణం పూర్తయింది. అదే ప్రాంతంలో ఉన్న భవన యజమాని హై కోర్టులో స్టే తేవడంతో అక్కడ పనులు నిలిచిపోయాయి. దీంతో పాఠశాల ప్రాంతంలో మురుగు నీరు నిల్వతో దుర్గంధం వెదజల్లుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మురుగు నీరు నిల్వతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు ఈ సమస్యను పరిష్కారం మార్గం చూడాలని. సమస్యను సత్వరమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

## సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి అందుతాయి





### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /నవీపేట్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక, సామాజిక,రాజకీయ,కుల గణన సర్వే చేపడుతుందని దీని ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతాయని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో ప్రజలు ఎన్యుమలేటర్లకు సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు.నవీపేట్ మండలంలో సోమవారం పలు ప్రాంతాల్లో అయన పర్యటించారు.ముందుగా మొకన్ పల్లి గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి తనిఖీ చేశారు.పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును పరిశీలించి,విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని టీచర్లకు ఆదేశించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కులపంపిణీ కార్యక్రమంలో పాల్గొని 85 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం నవీపేట్ మండల కేంద్రంలోని కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ సమగ్ర సర్వే పై ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరు వాస్తవ సమాచారం ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని తెలిపారు.గత10 సంవత్సరాలలో కేసీఆర్ సర్కారు చేయని పనులను 11నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి చూపారని తెలిపారు.గతంలో లక్ష రుణమాఫీ కొరకు 4 సంవత్సరాల సమయం పడితే సీఎం రేవంత్ రెడ్డి 1 సంవత్సరంలోనే 2లక్షల రుణమాఫీ చేశారని, మిగతా రైతులకు త్వరలోనే పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని, సన్నరకం వరికి 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ సర్కారు 10 సంవత్సరాలలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ కె. రాజేంద్ర ప్రసాద్ తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ నాగనాథ్, మండల రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతికి సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది తారచంద్ చౌదరి మృతి చెందడంతో నిజామాబాద్ బార్ అసోసియేషన్ సోమవారం మల్లెపూలు జగన్ మోహన్ గౌడ్ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమై మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ ఆయన మృతి న్యాయవాద సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాప సూచనగా విధులకు దూరంగా ఉండడాని తీర్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, ఉపాద్యాయులు పిండం రాజు, న్యాయవాదులు దొంపాల్ సురేష్, జయప్రకాష్, లోహియా, అరెటీ నారాయణ, మనిక్ రాజ్, బాలాజీ, శ్రీమాన్, యూనిస్ ఖాన్, యెర్రం విఘ్నేష్, నగేశ్వర్ రావు, శివాజీ భోస్లె, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి టిఎన్జీవో సభ్యత్వం స్వీకరించాలి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలోని ప్రతి ఉద్యోగి టిఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించాలని నిజామాబాద్ జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ఆదేశానుసారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఐ డి ఓ సి లోని కార్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్య శాఖ, ట్రెజరీ శాఖ, రెవెన్యూ శాఖలతో పాటు వివిధ శాఖలలో ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేసిన టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని టిఎన్జీవో ప్రాథమిక సభ్యత్వ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఉద్యోగి టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విధిగా రశీదును పొందాలని అధ్యక్షుడు సుమన్ సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, కోశాధికారి దినేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్, గురు చరణ్, అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలి

### పి.డి.ఎస్.యూ మాజీ ఉపాధ్యక్షుడు సాయినాథ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ


విద్యారంగ సమస్యలపై విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిడిఎస్యూ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వసరి సాయినాథ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిచ్ పల్లి గర్ల్స్ హాస్టల్ లో పి.డి.ఎస్.యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభను పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం 50 ఏండ్ల కాలంలో శాస్త్రీయ విద్యావిధానం, అసమానతలు లేని సమాజం కోసం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ అనేకమంది విద్యార్థి రత్నాలు అమరవీరులయ్యారని, సమాజంలో నేడు మహిళలకు రక్షణ లేదని, నిత్యం మహిళల పై దాడులు జరుగుతున్నాయని, విద్యార్థినిలు ప్రతి చోటా ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా స్కాలర్షిప్ల కోసం, ర్యాగింగ్ వ్యతిరేకంగా, జూనియర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం అమలు కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు వరుణ్, మాజీ పి.డి.ఎస్.యూ నాయకులు దాసు, డిచ్ పల్లి మండల నాయకులుసృజన తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### టీజీవో అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, సంఘం అమృత్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిజైన్, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్లపై దాడిని తెలంగాణ గజిటెడ్ అధికారుల జిల్లా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అలుక కిషన్, సంగం అమృత్ కుమార్ తీవ్రంగా ఖండించారు. వికారాబాద్ జిల్లా దుద్దడ గ్రామంలో ఒక ఫార్మా కంపెనీ ఏర్పాటు విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం అధికారులపై రైతుల ముసుగులో కొంతమంది అధికారులపై దాడి చేయడం హేయమైన చర్య అని వారు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని తమ నిరసనలను నిరసనను సంబంధిత వర్గాల వారు చట్టపరిధిలో వ్యక్తం చేయాలి తప్ప చట్టవిరుద్ధమైన పద్ధతులతో దాడికి పాల్పడటాన్ని తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధ్యక్షుడు అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి సంగం అమృత్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ జలగం తిరుపతి రావు, వైస్ ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి, కోశాధికారి దేవి సింగ్, ఉపాధ్యక్షుడు రాములు, జయంతి, సెక్రటరీ నాగమోహన్, ప్రవీణ్ కుమార్ లావణ్య, సాయి కృష్ణ, సాయిలు, ఇక్బాల్,. వినయ్ కుమార్, గోపికృష్ణ, నాగరాజు, గంగాధర్, చందర్, పావని టీజీవో తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం





టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

గుర్తుతెలియని మృతదేహం లభ్యమయ్యిందని, మాక్లూర్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. మాక్లూర్ మండల దాస్ నగర్ సమీపంలో నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి క్రింద కుళ్ళిన గుర్తుతెలియని మగమృత దేహం లభ్యమయ్యిందని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. మృతుని ఒంటిపై బ్లాక్ బ్లూ కలర్ చెక్స్ షర్ట్, దాని పై పింక్ కలర్ జర్కిన్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడు దాదాపు 25 రోజుల క్రితం మరణించి ఉన్నవచ్చని మృతదేహం కుళ్ళి గుర్తు పట్టని విధంగ యున్నాడని, ఎవరైనా ఈ ఆనవాల ప్రకారం గురరిస్తే, మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని మాక్లూర్ ఎస్ఐ తెలిపారు .

## జిల్లా బాలికలకు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్

### బాలుర జట్టు తృతీయ స్థానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఛాంపియన్షిప్ ట్రోఫీ అందుకుంటున్న జిల్లా బాలికల జట్టు



తృతీయ స్థానం దక్కించుకున్న జిల్లా బాలుర జట్టు.

తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ ను నిజామాబాద్ జిల్లా బాలికలు కైవసం చేసుకున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఈనెల 8 నుంచి 10 వరకు తిలక్ స్టేడియం, బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లాలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ తెలంగాణ రాష్ట్ర అండర్ 19 సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు ఫైనల్లో మెదక్ జట్టుపై 5-3 పరుగుల తేడాతో విజయం సాధించింది. బాలుర జట్టు తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్ లో మహబూబ్నగర్ జట్టుపై 5-2 పరుగుల తేడాతో విజయం సాధించి తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, అదిలాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 19 కార్యదర్శి బాబురావు, టోర్నమెంట్ ఎస్ జి ఎఫ్ స్టేట్ అబ్జర్వర్ మర్కంటి గంగా మోహన్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. జిల్లా జట్టుకు కోచ్ గా కె. సంగీతరావు, సునీత, నరేష్, అంజలి వ్యవహరించారు. క్రీడాకారులను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, జిల్లా బేస్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు నీరజ, రాజ్ కుమార్, పవన్, సుజాత, చిప్ప నవీన్, రాజేందర్, అభినందించారు.

### తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైన వారి వివరాలు..

బాలికల విభాగంలో టి. నేహా శ్రీ (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్ధపల్లి), ఎం. గంగోత్రి (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), జె. శ్రావ్య (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ), ఎన్. మహేశ్వరి (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్ధపల్లి), ఎం. ప్రీతి (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్ధపల్లి), బాలుర విభాగంలో ఐ. అశ్వజ్ (సాంఘిక సంక్షేమ కళాశాల ఆర్మూర్), జి. ప్రసాద్ (సాంఘిక సంక్షేమ కళాశాల ఆర్మూర్) అన్నారు. ఎంపికైన క్రీడాకారులు జనవరి మూడో వారంలో మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ గంగమోహన్ తెలిపారు.

## మంచి కార్యక్రమాలకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది

### ఇందూరు యువత సంస్థ సందర్శనలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజం కోసం మంచి కార్యక్రమాలు నిర్వహించే వారికి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ఇందూరు యువత మనశ్శాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి త్వరలో సహకారం అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బా ప్రాంతంలో గల ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ప్రతిపాదనలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని నిరుపిస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అందరికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ ప్రభుత్వం తోడుగా నిలుస్తుందని, 13 సంవత్సరాలుగా నిర్విరామంగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇందూరు యువత మనశ్శాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి కృషి చేస్తామని, అందుకు సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. అనంతరం నరాల రత్నాకర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇందూరు యువత అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నూడా ఛైర్మన్ కేశవేణు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వామ్యం కావలని అన్నారు. ఐ డి సి ఎం ఎస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్ మాట్లాడుతూ మానవత్వంతో ఇందూరు యువత చేసే కార్యక్రమాలు గొప్పవని కోనియాడారు. అనంతరం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మద్దుకూరి సాయిబాబు తమ సంస్థ నిర్వహించే కార్యక్రమాలను సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ బీసీపీ ఫ్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పై ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్మూర్ లోని బీసీ ఫ్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ పై బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి త్యాగ శేఖర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ సమయపాలనికి రావడం లేదని, హాస్టల్లో ఉండడం లేదని, పిల్లలకు భోజనానికి సంబంధించి మెనూ ప్రకారం కాక ప్రతిరోజు నీళ్ల పప్పు చారు పెడుతుందని ఆరోపించారు. ఇది కూడా నాసిరకంగా నాణ్యత లేకుండా భోజనం పెడుతున్నారన్నారు. అంతేకాకుండా విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మానసికంగా క్షోభకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పిల్లలు వార్డెన్ రూమ్ కి వచ్చి తమ సమస్యను చెప్పుకుంటే చిన్నపిల్లలును అని చూడకుండా కొడుతున్నారని, పిల్లలతో కూరగాయలు కోయించడం, గదులను శుభ్రం చేయడం వంటి పనులను హాస్టల్లో ఉండే వర్కర్లతో కాకుండా విద్యార్థులతో చేపిస్తున్నారని చెప్పారు. సాయంత్రం సమయంలో పిల్లలకు ఇవ్వాల్సిన స్నాక్స్ కూడా ఇవ్వడం లేదని, భోజనం గురించి హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించగా మీ పేరెంట్స్ మీ ఇంటి కాడ కూడా తినడానికి తిండి లేక ఈ హాస్టల్లోకి పంపించారని... మీకు ఇది పెట్టడమే ఎక్కువ.. మేము పెట్టిందే తినాలి.. అని చిన్నతనంగా చూస్తూ మానసికగా హింసస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పైన సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, హాస్టల్లో తరచుగా పర్యవేక్షణ చేసి అధికారులు ఏ బి సి డి ఓ కూడా పర్యవేక్షణ హాస్టలను చేయడం లేదని, సరైన పర్యవేక్షణ చేయకపోవడం వలనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



యుఎస్ఎఫ్ఐ హాస్టల్ యూనిట్ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగర కేంద్రంలో గల స్కూల్ హాస్టల్ లో యుఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ యూనిట్ కమిటీ కార్యదర్శి బాబు రావు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ వ్యవస్థాపక అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14, 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంద న్నారు. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడిందన్నారు. అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే నినాదంతో ముందు సాగుతూ, దేశంలో అందరికీ సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికై నాటి నుంచి నేటి వరకు కృషి చేస్తుందని అన్నారు. అదే విధంగా కొఠారి కమిషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ లో 10% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో 30% నిధులు కేటాయించాలని ఉన్న ఇప్పటి వరకు కనీసం సగం కూడా కేటాయించాలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా ఒక వైపు ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ ఇంకో వైపు ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని అన్నారు. అదే విధంగా ఈ అఖిల భారత మహాసభలలో ప్రస్తుత విద్యా రంగా పరిస్థితి పై చర్చించి, భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన చేసుకొని నూతన అఖిల భారత కమిటీని ఎన్నుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను జయప్రదానికి విద్యావేత్తలు, మేధావులు సలహా, సూచనలు, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ యూనిట్ కమిటీ సభ్యులు పోశెట్టి, హరి ప్రసాద్, వంశి, రోహిత్, సాయిప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను క్షుణ్ణంగా సమీక్షించి దర్యాప్తు ముగించాలి

**మహిళల భద్రత కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలి**

**నేరాల పరిశోధన పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలి**

**సైబర్ మోసాల నియంత్రణకు 1930 ఫోన్ నెంబర్ గురించి అవగాహన కల్పించాలి**

**నెలవారి సమీక్ష సమావేశంలో ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధు శర్మ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి ఆ దర్యాప్తులను త్వరితగతిన ముగించే విధంగా చూడాలని నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సిహెచ్ సింధు శర్మ ఆదేశించారు. పోలీస్ కార్యాలయంలో కమీషనరేట్ పరిధిలోని నేరాల నియంత్రణ కోసం సంబంధిత ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు ఎస్.ఐలతో నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. ఇందులో భాగంగా పలు అంశాలపై చర్చించారు. చర్చించిన అంశాలలో పోలీస్ స్టేషన్ ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడు సహాకారం అందించాలన్నారు. ఇప్పటి వరకుజరిగిన నేరాలలో త్వరితగతిన పరిశోధన పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. ఇకపోతే మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మొదలగు చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు, లాడ్జిలలో ఎప్పటికప్పుడు ముమ్మ రంగా తనిఖీలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా పెండింగ్ లో ఉన్న ఎన్.బి. డబ్ల్యూస్లపై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులలో పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ సర్వ్ చేయాలన్నారు. అవసరం అయితే ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారు. దీంతోపాటు సైబర్ మోసాల నియంత్రన కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలని, అన్ని పోలీస్ స్టేషన్ పరిదిలలో పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ల ఏర్పాటు, రాత్రి సమయాలలో వాహనాల తనిఖీ చేసి, దొంగతనాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో నిఘా వ్యవస్థ పటిష్ట పరచాలన్నారు. డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎల్ అండ్ ఒ) బస్వారెడ్డి, ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# కార్తికేయ సర్వీసెస్ ఔట్ సోర్సింగ్ టెండర్ రద్దు చేయాలి

**దండి వెంకట్ డిమాండ్, మున్సిపల్ కమిషనర్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



కార్తికేయ సర్వీసెస్ ఔట్సోర్సింగ్ టెండర్ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీ ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధుల నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల టెండర్ టైం మార్చి నెల వరకు ఉన్నప్పటికి 8 నెలల ముందే కొత్తగా కార్తికేయ సర్వీసెస్ హైద్రాబాద్ వారికి కాంట్రాక్ట్ ఇచ్చారని, కానీ ఆ కాంట్రాక్టర్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ చెల్లించడం నిర్లక్ష్యం చేస్తున్నందుకు కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ టెండర్ ను రద్దు చేసి ఔట్ సోర్సింగ్ కార్మికుల హెల్ప్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్–నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్– (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కలిసి ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. నెల నెల వేతనాలు వేసే సందర్భంగా కొంత మంది కార్మికులకు బ్యాంక్ లో డబ్బులు వేయడం లేదన్నారు. కార్మికులు ఫోన్ చేసి అడిగితే రేపు మాపు అంటూ కాలేయాపన చేస్తున్నారని తెలిపారు. దశరా పండుగ రోజున జోన్ 2 లో పని చేసే మధుకు జీవితం వేయలేదని, పండుగ రోజున కార్మికుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా ఇబ్బంది పడ్డదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వ్యక్తిగతంగా ఫోన్ చేసినా స్పందించడంలేదని, యూనియన్ నాయకులు ఫోన్ చేసి కార్మికుల సమస్యలు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల వేతన డబ్బులు బ్యాంక్ లో ఎందుకు వేయడం లేదని ప్రశ్నిస్తే వివరాలు సరిగా లేవని బుకాయిస్తున్నారని తెలిపారు. 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికుల వివరాలు కొత్తగా వచ్చిన కార్తికేయ సర్వీసెస్ కాంట్రాక్టర్ రాగానే మాయమవుతుందా అని ప్రశ్నించారు. అదేవిధంగా కార్మికుల కుటుంబ సభ్యుల పేరుపై ఔట్ సోర్సింగ్ కార్మికుల మార్పు విషయంలో కార్తికేయ సెక్యూరిటీ సర్విస్ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కు లెటర్ కోసం గత రెండు నెలలుగాఫోన్ చేస్తే లెటర్స్ ఇవ్వడం లేదన్నారు. గతంలో ఉన్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టర్లు ఈవిధంగా ఎప్పుడు వ్యవహారించలేదని, కావున కార్తికేయ సర్వీసెస్ వెంటనే నోటిసులు జారి చేసి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ రద్దు చేసి కార్మికుల సెల్ఫ్ హెల్ప గ్రూప్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సప్లై యూనియన్ కార్యదర్శి ఎ. హరిష్, నాయకులు మురళి, శ్రీశైలం, విశ్వనాథ్, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# ఏబీవీపీ కార్యకర్తలపై దాష్టికంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**

**గాయపడిన ఏబీవీపీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని మృతి చెందగా ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకోవడానికి వెళ్లిన ఏబీవీపీ కర్తలపైన దాష్టికంగా దాడి చేయడాన్ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా తీవ్రంగా ఖండించారు. ఆత్మహత్యలకు అడ్డాగా మారిన పరిస్థితి ఉందని, బాసర వరుస ఆత్మహత్యాల వెనుక ఉన్న కారణాలు నిర్ధారించడానికి విచారణ కమిటీ వేయాలని, ఆత్మ హత్యలకు గల కారణాలను వెలుగులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏబీవీపీ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేసి గుండాలుగా వ్యవహరించిన పోలీసులను, సెక్యూరిటీ సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యులైన సీఐ రాకేష్ ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పోలీసుల, సెక్యూరిటీల చేతిలో తీవ్ర గాయలపాలైన ఎం. సాయి కుమార్ ను నిజామాబాదు సివిల్ హాస్పిటల్ లో ఎమ్మెల్యే ధన్ పాల్ పరామర్శించారు.

# సమగ్ర సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ పట్టణంలోని 38వ వార్డులో నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వేను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ల వద్ద సర్వేకు సంబంధించిన పేపర్లను పరిశీలించారు. ప్రజల నుంచి ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, కౌన్సిలర్ జావిద్ తదితరులు ఉన్నారు.

# రైలు ఢీకొని వృద్ధుడు మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సిఫారం వద్ద రైలు ఢీకొన్న ఘటనలో ఎమ్మెస్సిఫారం గ్రామానికి చెందిన మహమ్మద్ కాశీం (71 )అనే వృద్ధుడు మృతి చెందాడు.ఎమ్మెస్సిఫారం గ్రామానికి చెందిన మహమ్మద్ కాశీం ఉదయం కాలకృత్యాలు తీర్చుకొనేందుకు రైల్వే ట్రాక్ దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొని తీవ్ర గాయాలతో అక్కడిక్కడేమృతి చెందాడు.సమాచారంతో నిజామాబాద్ రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని మృతదేమాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైలుపట్టాలు దాటి వెళ్ళే క్రమంలో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని రైల్వే ఎస్సైసాయిరెడ్డి తెలిపారు.

# ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో పయనించాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



నేటి మానవాళికి జీవన విధానానికి బౌద్ధ ధర్మం దిక్సూచి అని, బుద్ధుని బోధనలు విలువలతో, సమానత్వంతో, మానవత్వతో కూడిన బోధనలని, ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో పయని ంచాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తెలిపారు. 68వ ధర్మ చక్ర పరివర్తన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతకానీ మహర్ సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిం చిన కార్యక్రమంలో బౌద్ధ మహాసభ కమిటీ సభ్యులు, అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు, భీమ్ సేన కమిటీ సభ్యులు, సమతా సైనిక దళ్ సభ్యులతో కలసి దుర్గం నగేష్ పాల్గొన్నారు. ముందు గా బౌద్ధ భిక్షువు సిద్ధిరక్కిత ఉపాసకులతో బుద్ధవందనం నిర్వహించి, పంచశీల జెండాను ఆవిష్కరించారు. బుద్ధుని ప్రవచనాలు వినిపించారు. ఈసందర్భంగా దుర్గం నగేష్ మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుని మార్గం అనుసరణీయమని, బౌద్ధం నేడు ప్రపంచంలో నాలుగో పెద్ద మతంగా ఉందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారని తెలిపారు. బుద్ధుని బోధనలో పంచశీల ముఖ్యమైందని, ప్రాణ హాని చేయరాదని, దొంగతనం ఉండరాదని, అబద్ధ మాడరాదని, వ్యభిచారంను నివారించాలని, మత్తు పానీయాలను నిరోధించాలని 2,600 ఏళ్ల క్రితమే బుద్ధుడు చెప్పాడని వివరించారు. దుఖా:నికి కారణం కోరికలని, వాటిని అధిగమించడానికి అష్టాంగ మార్గాన్ని ఆచరించాలని గౌతమ బుద్ధుడు ప్రబోధించాడన్నారు. నేడు ప్రపంచంలో దాదాపు 30 దేశాలలో బౌద్ధం అమలులో వుందన్నారు. పుట్టుకతో సంబంధం లేకుండా ప్రతి మనిషి బుద్ధుడులా జీవించవచ్చునని తెలిపారు. దేశానికి బుద్ధిజమే శరణ్యమని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 5 లక్షల మందితో నాగపూర్ లో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించాలని గుర్తుచేశారు. తెలంగాణలోని బుద్ధిష్టులు ఉన్న మహర్లు కొన్నిచోట్ల మహర్లుగా, మాలలుగా, ఇంకర్లుగా, నేతకానీలు, మాలశాలిలుగా పిలవబడుతూ, ప్రభుత్వ రికార్డుల్లో తక్కువ జనాభాగా చూపబడుతున్నారని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జన కులగణన సర్వేలో కులం కాలంలో నేతకానీ/ మహర్ గా నమోదు చేస్తూ, మతం కాలంలో బౌద్ధం అని నమోదు చేయించుకోవాలని సూచించారు. 20 లక్షల పైన ఉన్న నేతకాని మహర్ సమాజం తమ జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగం రావాల్సిన రిజర్వేషన్ ప్రతిఫలాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దుర్గం స్వామి, సిద్ధార్థ రామ్మూర్తి , బౌద్ధ మహా సభ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మహుల్కర్, ఉపాధ్యక్షులు జాడి రాము,ప్రభాకర్ గడపల్లె, రత్నం బాబురావు, జాడి రాము, తోటపల్లి భూమన్న,దుర్గం లక్షన్ యుగంధర్ సాయి, దుర్గం శంతయ్య, అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు అశోక్ మోవల్కట్,పుల్లయ్య కాంబ్లె,,విజయ్ ఉప్రే, భీమ్ సేన సభ్యులు నేతకాని మహర్ సంఘం సభ్యులు దుర్గం ఎల్లయ్య, జాడి రాజేశం, సోదరి తిరుపతి, , సమతా సైనిక్ సభ్యులు జాడి దిలీప్ కుమార్ ,దుర్గం విశ్వనాథ్,దుర్గం లింగయ్య, వెంకటస్వామి, బౌద్ధప్రచార బజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ కమిషనర్కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గద్దె రాజు ను సోమవారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మొక్కను బహుకరించారు. అదేవిధంగా మున్సిపల్ నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన టి స్వామి ని సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, కార్మికులకు నిరంతరం సేవలు అందించాలని, కార్మికులకు చిన్న చితక సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ గద్దె రాజు సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల రాజలింగు, క్యాతనపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఎం మహేందర్, కార్యదర్శి ఐలన్న, నాయకులు రమేష్, తిరుపతి, రాజు, రాజయ్య లు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ స్నేహం, సహవాసంతో ముడిపడి ఉంది

**రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఇంగు రాజేశ్వర్**

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దీపావళి స్నేహ సమ్మేళనం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలోనే ఈ సంస్థ స్నేహం, సహవాసం అనే అంశాలతో ముడిపడి ఉందని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఇంగు రాజేశ్వర్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రోటరీ సభ్యుల కుటుంబాలు కలిసి దీపావళి స్నేహ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఇంగు రాజేశ్వర్ హాజరై సభ్యులందరిని ఉద్దేశించి మాట్లాడుతూ స్నేహం మధురమైనదని స్నేహం కలయికతో బంధం మరింత పటిష్టమవుతుందని అన్నారు. అందుకే రోటరీ అంతర్జాతీయ సంస్థ స్నేహం, సహవాసం అనే అంశాలతో ముడిపడి అంతర్జాతీయంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలుపుతున్నామన్నారు. ముందుగా లక్ష్మీ పూజా కార్యక్రమం నిర్వహించి తదనంతరం పటాసుల శబ్దాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారులు కమల్ ఇనాని, గోవింద్ జవహర్ కుటుంబాల సభ్యుల మధ్య వివిధ రకాలైన ఆటలు ఏర్పాటుచేసి ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎన్ ఆర్ ఎస్ టి చైర్మన్ వేద ప్రకాష్ మిట్టల్, సహాయ కార్యదర్శి ధీరజ్ రెడ్డి, వక్తలు రాజ్కుమార్ సుబేదార్, పవన్ పాండే, అధిక సంఖ్యలో కుటుంబాలు వారి సభ్యులు హాజరై చక్కటి సాయంకాలాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.





# మహిళల రక్షణ, భద్రత కోసమే పోలీసులు

**మహిళలెవరు భయపడకండి, ధైర్యంగా ఉండండి**

**సమస్యలపై పోలీసులను సంప్రదించండి**

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




మహిళ రక్షణ బద్ధత కోసమే పోలీసులు ఉన్నారని మహిళలు భయపడకుండా ధైర్యంగా ఉంటూ సమస్యలపై పోలీసులను సంప్రదించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్స్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం విభాగానికి జారీ చేయబడిన టీజింగ్, ర్యాగింగ్, వర్క్ ప్లేస్ హరాస్మెంట్, సోషల్ మీడియా హరాస్మెంట్, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి తదితర వాటిపై అవగాహన కల్పించేందుకు వాల్ పోస్టర్లను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి, షీ టీం సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి మాట్లాడుతూ, మహిళలు ఎవరైనా ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు, లైంగిక వేధింపులకు గురిచేసిన, బ్లాక్మెయిల్ చేసిన, మహిళలు పని చేస్తున్న ప్రదేశాలలో ఎవరైనా మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీ టీం ను సంప్రదించాలని సూచించారు. మహిళలు పని చేసే ప్రదేశాల్లో స్వేచ్ఛగా, సురక్షితంగా పనిచేయడం మహిళా ఉద్యోగిగా అది వారి హక్కు అని తెలిపారు. పిల్లలు, విద్యార్థినిలు, యువతులు, మహిళల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఎవరైనా ఎవరి వలనైనా ఇబ్బందులకు గురైతే, భయపడకుండా ధైర్యంగా ఉండి, వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు, రామగుండం పోలీస్ కమిషనర్ షీ టీం వాట్సాప్ నెంబర్ 6303923700, ఫేస్బుక్ ఐడీ షీటీం రామగుండం, ట్విట్టర్ ఐడి షీటీంఆర్జిఎం, ఇంస్టాగ్రామ్ ఐడి షీటీంఆర్జీఎం ల ద్వారా సైతం సంప్రదించాలని సూచించారు. తల్లిదండ్రులు రోజు కాసేపు వారి పిల్లలతో మాట్లాడి, సరదాగా వారికి సమయం కేటాయించాలని, సమాజంలో మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికి వివరించాలన్నారు. అదేవిధంగా పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల్ జోన్ షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ హేమ, పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల పరిధిలోని షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్తయ్య తనకు ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూమిని తనకు తెలియకుండా అక్రమంగా పట్టా మార్చుకుని రుణమాఫీ పొందిన విషయంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట వెంకటస్వామి తనకు గ్రామ శివారులో భూమి ఉందని, కొంతమంది అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి రైతుబంధు డబ్బులు పొందారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలానికి చెందిన వసుంధర మండల సమాఖ్య సభ్యులు జన్నారం ఆర్టిసి బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ భూమిలో అమ్మ క్యాంటీన్ నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం లంబడితండా (కె) గ్రామానికి చెందిన బానోత్ ఈశ్వరి, కున్సోత్ మోతి, అజ్మీర రాజిలి, అజ్మీర జమున తమకు బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి శివారులో భూమి ఉందని, సింగరేణి కేకే 2 ఓసిపి సర్వే సమయంలో తమ భూమి సర్వే చేయలేదని, ప్రస్తుతం సింగరేణి సంస్థ పైప్లైన్ వేయడంతో పంట నష్టం జరుగుతుందని, ఈ విషయమై తగు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ముత్యం మొగిలి తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమి ధరణి పోర్టల్లో తనకు విక్రయించిన వారి పేరిట చూపుతోందని, దీనిని అవకాశంగా తీసుకొని అతని కుమారుడు విరాసత్ చేయించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పిడిఎస్యు విద్యార్థి సంఘం ప్రతినిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు, వార్డెన్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామసభ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామ సభ జరిగినది .గ్రామ సభలో ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆడిట్ నడిచినది .తనిఖీలో భాగంగా ఎన్ని పనులు చేసినారు ,ఎంత ఖర్చయినది, కూలీలకి ఎంత ఇచ్చినది, మొదలగు విషయాలు పరిశీలన జరిపి సంతృప్తి వ్యక్తం చేసినారు .కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విజయరాజు, గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి పరిశీలకుడు కనపర్తి వెంకటేశ్వరరావు ,డి ఆర్ పి, ఆర్పీలు ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, మ్యాట్ గోపి, పంచాయతీ సిబ్బంది, రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో ఎన్నో వినూత్న ఆవిష్కరణలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి తో కలిసి హాజరై, ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలను గౌరవించుకుంటూ ఆజాద్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ఐఐటి లు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని, జాతిపిత మహాత్మాగాంధీ వెంట నడిచిన ముఖ్యులలో ఒకరైన ఆజాద్ 35 సంవత్సరాల వయస్సులోనే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి నిర్వహించారని, హిందూ, ముస్లీం ల మధ్య శాంతియుతంగా ఒకతాటిపైకి తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. మహనీయుల ఆచరించి చూపిన సన్మార్గాలను యువత అనుసరిస్తూ దేశాభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి

**ఆనందోత్సవాలతో వివిడిసి ఫ్రెషర్స్ డే వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని, అది నేరవేర్చుకునెందుకు ముందుకు సాగాలని అందుకు కళాశాల యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పట్టణంలోని సాయి మిత్ర గార్డెన్లో కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు ఆనందోత్సవాల నడుమ, ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, గత 24 సంవత్సరాల క్రితం స్వర్గీయ గోనె హనుమంతరావు ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశ్యంతో స్థాపించబడిన విద్య వ్యవస్థ వారి ఆశయాలకు అనుగుణంగానే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించే విధంగా వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ తోడ్పడు అందిస్తున్నావని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు యాదగిరి శేఖర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత డ్రగ్ మహమ్మారికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కలలు సాకారం చేసే విధంగా ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని,అవి సాధించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి ,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువుకు దూరం కాకుండా ఉండే విధంగా చూడాలన్నార. సందర్భంగా నిర్వహించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రామ్ వేణు, మండల అధ్యక్షుడు ఉప్పలయ్య, కళాశాల అధ్యాపకులు షరీనా, చైతన్య, తిరుమల, చిరంజీవి, తాజ్, శ్రీలేఖ, వంశీ, సతీష్, శ్రీనివాస్, రాజేష్, సమీర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రూప్ 3 పరీక్ష కేంద్రాల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 17, 18న నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను సోమవారం మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు సందర్శించి, తనిఖీ చేశారు. గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పట్టణంలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2064 మంది అభ్యర్థులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చేపట్టవలసిన భద్రత చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి నీటి సరఫరాకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా లో ఆర్కే 5 జిఎల్ఎస్ఆర్ నిర్వహణ పనుల వల్ల సోమవారం నుండి శ్రీరాంపూర్ నుండి మందమర్రికి నీటి సరఫరా నిలిచిపోయిందని దీంతో మందమర్రి, రామకృష్ణాపూర్, బెల్లంపల్లి పట్టణాలకు నీటి సరఫరా నిలిచిపోయిందని సింగరేణి అధికారులు సోమవారం ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు పూర్తి చేసిన వెంటనే నీటి సరఫరాను తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, అప్పటివరకు ప్రజలు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహించదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:





విద్యార్థుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహించవద్దని మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత తెలిపారు. సోమవారం ఆమె మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తో కలిసి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల, కేజీబివి పాఠశాలలను, హాస్టల్ వసతి ని, హాస్టల్లోని మందుల ఎక్స్ పెయిరీ తేదీలను పరిశీలించారు. అంతకుముందు మండలం ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ మండలంలోని పొన్నారం, వెంకటాపూర్ గ్రామ పంచాయతీల ను, ఆయా గ్రామ పంచాయతీలలోని నర్సరీలను పర్యవేక్షించారు. అదేవిధంగా పొన్నారం, వెంకటాపూర్, సారంగపల్లి గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ను పర్యవేక్షించి, సర్వేను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

**దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు**

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని సోమవారం సంగెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సన్నాలకు రూ.500లు బోనస్ రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుంది రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలి. దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుంది దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు డైరెక్టర్లు కాకులారపు భిక్షం రెడ్డి, మజీద్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎనగందుల రామచంద్రు, పులుగుజ్జ యాకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగాని వెంకటయ్య, కలకోట్ల మల్లేష్,జటంగి లింగయ్య సిబ్బంది యాదగిరి, ఉమేష్,రైతులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-11-2024


# పోగొట్టుకున్న మొబైల్ బాధితునికి అప్పగింత

**తుంగతుర్తి సీఐ డి శ్రీను నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన షేక్ జాని తన మొబైల్ ను పోగొట్టుకుని తుంగతుర్తి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం తుంగతుర్తి సీఐ డి శ్రీను అట్టి మొబైల్‌ను సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 8 మొబైల్స్ ట్రేస్ చేసి బాధితులకు అప్పగించారు. సీఐ మాట్లాడుతూ.. ఎవరిదైనా మొబైల్ పోగొట్టుకున్నా, దొంగలించబడినా వేంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా త్వరగా మొబైల్ ని ట్రేస్ చేయవచ్చన్నారు అని తెలిపినారు.



# సంస్థానంలో పోలీసుల తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు నియోజకవర్గం రిపోర్టర్ గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం రోజువారి తనిఖీల్లో భాగంగా ప్రాచీన శివాలయం వద్ద ఎస్సై జగన్ ఆధ్వర్యంలో కారులో ఆటోలో ద్విచక్ర వాహనంలో గంజాయి డ్రగ్స్ పదార్థాలను సరఫరా చేయకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బస్వాపురం సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాదు స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు తదితరులు .

# జాతీయ విద్యా దినోత్సవంలో పాల్గొన్న పోచారంశ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోని పాఠశాలలను సందర్శించి జోనల్ స్పోర్ట్స్ మీట్ లో , జాతీయ విద్యా దినోత్సవం 2024 సంధర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. బోర్లం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో 10వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని ఆటలను ప్రారంభించారు. అనంతరం బోర్లం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో జాతీయ విద్యాదినోత్సవం 2024 సంధర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో బాన్సువాడ పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలఅధ్యాపకులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి విద్యార్థి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రమాదవశాత్తు నీట మునిగి విద్యార్థి మృతి చెందిన ఘటన బాన్సువాడ డివిజన్ పరిధిలోని నియంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. నిజాంసాగర్ ఎస్సై కే. సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం మమ్మద్ నగర్ మండలం కొమ్మలంచ గ్రామానికి చెందిన గు ను కుల పోశయ్య కుమారుడు శివానంద్ (18) బాన్సువాడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం ఉదయం మల్లూరు లోని అత్తమ్మ ఇంటికి వచ్చా డు. అక్కడ అత్తమ్మ కుమారుడు సందీప్ ,ఇతరులతో కలిసి ఆదివారం సాయంత్రం మంజీరా నదిలోకి స్నానం చేయడానికి వెళ్ళాడు. నదిలో దిగిన అతడు ప్రమాదవశాత్తు ఈత రాక నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శ వ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి గు నుకుల పోశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే. సుధాకర్ తెలిపారు.

# కులగణన సర్వేను పరిశీలించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని బోర్ల క్యాంపులో సోమవారం బాన్సువాడ శాసనసభ్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కుల గణన సర్వేను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించి సర్వేకు వచ్చిన వారికి పూర్తి వివరాలు అందించాలని కోరారు. అయిన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.

# ఈ రేసింగ్‌తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి..?

**తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలి పెట్టదు, ఎవరికైనా శిక్షతప్పదు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి..? కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటి – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధం అవుతున్నారు. తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలి పెట్టదు, ఎవరికైనా శిక్షతప్పదు – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." గాంధీ భవన్ లో ఫార్ములా ఈ కారు రేస్ లకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పు జరగలేదని, తప్పు జరిగితే జైలుకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో తనను జైల్లో పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని కేటీఆర్ అన్నారు. అరెస్టు అవుతానని కేటీఆర్ ముందుగానే మానసికంగా సిద్ధం అవుతున్నారని, తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పు చేసిన ఏ నాయకుడైన శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా ఈ రేసింగ్ ను ఏర్పాటు చేసామన్న కేటీఆర్ అసలు ఈ రేసింగ్ తో తెలంగాణకు వచ్చిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. కార్ల రేసింగ్ పై అనేక విమర్శలు వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టినట్లు చేసినా బిఆర్ఎస్ కు సిగ్గు రాలేదని, బిఆర్ఎస్ పాలనలో సామాన్యులు మంత్రులను కలిసే పరిస్థితి ఉండేది కాదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో మంత్రులతో సహా స్వయంగా ముఖ్యమంత్రితో కూడా ప్రజలకు కలిసే అవకాశం ఉందని అన్నారు. పదకొండు నెలలు అధికారంలో లేకపోతే కేటీఆర్, హరీష్ రావ్ లు తట్టుకోలేక నిస్సహాయ స్థితిలో మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్ కి ఇన్ని లక్షల కోట్ల సంపద ఎక్కడి నుంచి వచ్చిందో తెలంగాణ ప్రజలకి తెలుసనీ పేర్కొన్నారు.

# మహనీయులు చూపిన మార్గంలో పయనించాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-






దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులు ఆచరించి చూపిన సన్మార్గాలను యువత అనుసరిస్తూ, దేశాభివృద్ధికి దోహదపడాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి తెలిపారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ ప్రభుత్వ మైనార్టీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో ఎన్నో వినూత్న ఆవిష్కరణలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. దేశ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలను గౌరవించుకుంటూ ఆజాద్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్ఠం చేస్తూ ఐఐటి లు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని, జాతిపిత మహాత్మాగాంధీ వెంట నడిచిన ముఖ్యులలో ఒకరైన ఆజాద్ 35 సంవత్సరాల వయస్సులోనే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి నిర్వహించారని, స్వాతంత్ర్య సమరంలో హిందూ, ముస్లీం లను శాంతియుతంగా, వారిని ఒకతాటి పైకి తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు భార్గవి, ఆఫీజా, ఏఎంసీ డైరెక్టర్ తాజ్ ముల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ సత్తార్, మైనార్టీ కమ్యూనిటీ నాయకుడు షాకీర్ కళాశాల ప్రిన్సిపాల్ సంధ్య, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 65 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండల పరిధిలోని మీర్జాపూర్, సంగెం, బొమ్మందేవ్ పల్లి గ్రామాల డబుల్ బెడ్ రూం ఇళ్ళకు మంజూరైన బిల్లుల చెక్కులను 65 మంది లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .లబ్ధిదారులకు బాన్సువాడ పట్టణంలోని పోచారం నివాసం వద్ద పంపిణీ చేశారు.మీర్జాపూర్ గ్రామం 40 మందికి 36,03,948/-సంగెం గ్రామం20మందికి4,08,000/-బొమ్మందేవ్ పల్లి గ్రామం 5 గురికి 14,17,737/-మొత్తం : 54,29,685/-.ఈ కార్యక్రమంలో నసురుల్లబాద్మండలనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి...

**సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు విజ్ఞప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని జుక్కల్ నియోజక వర్గం ప్రజలకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు విజ్ఞప్తి చేశారు. ఇంటింటి సమగ్ర సర్వే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసంనిర్వహిస్తున్నామన్నారు ఇది ఎవరి సమాచారాన్ని ఇబ్బంది పెట్టేందుకు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక దిక్సూచి అవసరాల కోసం తీసుకుంటున్న సమాచారం మాత్రమే అని, ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు అని, ఎనిమరేటర్లతో కలిసిసందేహాలను నివృత్తి చేసుకోవాలని ,సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త వహించి, ఇలాంటి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులతో పంచుకో వద్దని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మం కాంతారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పిట్లం ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానం

**శుభాకాంక్షలు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండలం నూతన ఏఎంసి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన బీసీ నాయకులు చీకోటి మనోజ్ కుమార్‌ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువాకప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, కామారెడ్డి జిల్లా కార్యదర్శి లోక సంతోష్, జుక్కల్ నియోజకవర్గం బీసీ సంఘం ఇంచార్జ్ ఆకుల లక్ష్మణ్ యాదవ్, బీసీ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిట్లం మండలం నాయకులు హనుమాన్లు యువకులు, తదితరులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ విషయంలో కుట్రలు పసిగట్టకపోతే ప్రమాదమే

**ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మెక్కా సాయి మాదిగ.**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మాదిగలు, ఉపకులాల ప్రజలు జరుగుతున్న అన్యాయాన్ని గమనించాలి. న్యాయం కోసం, ముప్పై ఏండ్ల దండోరా పోరాట ఫలితాన్ని పొందడం కోసం, మన జాతి భావితరాల బిడ్డల బతుకు కోసం, భవిష్యత్తు కోసం, మోసం చేస్తున్న పాలకులపై యుద్ధానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది, జరుగుతున్న నష్టాన్ని గ్రహించి మేల్కొనండి.. జాతి యావత్తును పోరాటానికి సిద్ధం చేయండి.కుట్రలను, కుతంత్రాలను, కుయుక్తులను తిప్పి కొట్టాలి.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఉన్నత స్థాయి రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రంలో తక్షణమే ఎస్సీవర్గీకరణను అమలు చేసుకోవాలి, ఆదిశగా రాజకీయాలకు అతీతంగా జాతిభవిష్యత్తూ కోసం జరిపే పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలి అని కామారెడ్డి జిల్లా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మెక్కా సాయి మాదిగ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. లేనట్లయితే భవిష్యత్తులో మాదిగ, మాదిగ జాతి ఉప కులాలకు తీవ్ర నష్టం వాటిల్లి ప్రమాదం ఉందని హెచ్చరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
12-11-2024



# రెండు పడక గదుల నిర్మాణం పనుల పరిశీలన

**రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం క్యాంప్ దుర్గమ్మ కాలని లో నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను, డ్రైనేజీ,సీసీ రోడ్ల పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడనియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. స్థానికులు కాలనిలో పలు సమస్యలను పోచారం దృష్టికి తీసుకురాగాఅధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సమాజంలో అందరికీ సమాన అవకాశాలు దక్కాలనే సదుద్దేశంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన ఇంటింటిసర్వేకార్యక్రమంలో బోర్లం గ్రామంలో పాల్గొన్నారు. కులగణన సామాజిక వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న అంతరాయాలను తొలగించే ప్రక్రియ, ఇది ఒక గొప్పనిర్ణయం, ఈ నిర్ణయం దేశానికే దిక్సూచి కాబోతున్నది అని పోచారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడమండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీలో జూడో సౌత్, వెస్ట్ జోన్ మెన్ అండ్ ఉమెన్ జట్ల ఎంపిక

**ఎంపికైన జట్ల ను అభినందించిన ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నూతనంగా ఏర్పాటుచేసిన జూడో హాల్లో మెన్ అండ్ ఉమెన్ సౌత్ వెస్ట్ జట్లను ఎంపిక సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో జట్లను ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ కైలాష్ యాదవ్, తెలంగాణ హ్యాండ్ బాల్ సెక్రటరీ శ్యామల పవన్ కుమార్, జె ఎన్ టి యూ హెచ్ సుల్తాన్పూర్ ప్రిన్సిపల్ నరసింహ నాయక్, ఇతర ఫిజికల్ డైరెక్టర్స్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఎంపికైన ఈ జూడో సౌత్, వెస్ట్ జోన్ మెన్ అండ్ ఉమెన్ జట్లు, నవంబర్ 22 నుంచి 30 వరకు ఎల్ ఎన్ సిటీ యూనివర్సిటీ భోపాల్ మధ్యప్రదేశ్ లో జరిగే సౌత్ వెస్ట్ టోర్నమెంట్స్ లో జేఎన్టీయూహెచ్ జూడో జట్లు పాల్గొంటాయని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుడు దుర్గా ప్రసాద్ కుటుంబానికి నష్టపరిహారం

**ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని శ్రీనివాస్ నగర్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా దుర్గాప్రసాద్ అనే కార్మికుడు గోవా కట్టెలు కడుతుండగా అకస్మాత్తుగా పైనుంచి కిందకి పడిపోయాడు నడుముకి బలమైన గాయాలు కావడంతో అక్కడ ఉన్న కాంటాక్ట్ వెంకటేష్ నిర్లక్ష్యం వల్లే ఏలాంటి సేఫ్టీ లేకుండా భవన నిర్మాణ పనులు చేయించడం వల్ల ఇలాంటి కార్మికులకు గాయాలు ప్రాణాలు పోతున్న పట్టించుకోని భవన నిర్మాణ దారులు... భవన నిర్మాణ కార్మికుడు దుర్గా ప్రసాద్ కి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు చాలా ఆందోళన చెందడం జరిగింది... భవన నిర్మాణ పనులు చేస్తున్న దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన తోటి మిత్రుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కర్మకుడికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ కాంట్రాక్టర్ వెంకటేష్ తో మాట్లాడి, దుర్గా ప్రసాద్ భవన నిర్మాణ కార్మికునికి రావాల్సిన నష్టపరిహారం, హాస్పిటల్ ఖర్చులు ఇవ్వాలని, మొత్తం హాస్పిటల్ ఖర్చులు 30,000, నష్టపరిహారం 70,000, మొత్తం ఒక లక్ష రూపాయలు, వాళ్ల కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది.. దుర్గా ప్రసాద్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో వచ్చి ఒక దేవుడులా మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది

**ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్**

**మరిపెడ, అబ్బాయిపాలెం, చిల్లంచర్ల లో ఐకెపి వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**పాల్గొన్న పాక్స్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మానుకోట జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఐకెపి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ .గత ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. మరిపెడ, అబ్బాయి పాలెం, చిల్లంచర్ల లో ప్రభుత్వ వడ్లు కొనుగోలు కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రామ చంద్రనాయక్ మాట్లాడుతూ ప్రతిపక్ష బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వం పై బురద చల్లుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బదనాం చేస్తుందని, వారి హయాంలో సర్పంచులు చేసిన పనులకు డబ్బులు చెల్లించకుండా ఇప్పుడు సర్పంచులను రెచ్చగొట్టి రోడ్డు పైకి ఎక్కి ధర్నాలు చేయడం సిగ్గుచేటుగా ఉందాన్నారు, రైతులకు ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు 500 రూపాయల అదనపు బోనస్ రైతుల అకౌంట్లలో జమ చేయడం జరుగుతుందన్నారు, ఈ సమావేశంలో పాక్స్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండీ ఆఫ్సర్, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్, జిల్లా కార్యదర్శి రవి నాయక్, షేక్ అఫ్జల్, పానుగోత్ రాంలాల్, గంధసిరి అంబరీష, కుడితి నరసింహ రెడ్డి, ముదిరెడ్డి నరేష్ రెడ్డి, చాపల శ్రీనివాస్ రెడ్డి కారంపూడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మినారాయణ, గుండగాని వెంకన్న,భాషిపంగు ఇద్దయ్య,బంక ప్రమోద్,సురేష్ నాయక్,భాషిపంగు రవికాంత్, బోడ రమేష్ నాయక్,లెజెండ్ పర్శురాములు,సైదులు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి దుస్సా చేరాలు

**పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో దుస్సా చేరాలు స్మారక సభ**

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:




దేశంలో కుల, మత, ఆర్థిక అసమానతలు లేని శాస్త్రీయ విద్య సాధన కోసం జరిగే పోరాటాలకు దుస్సా చేరాలు నేటికీ దిక్సూచిలా నిలుస్తున్నాడని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ లు అన్నారు. సోమవారం నల్లబెల్లి మండలం మేదేపల్లి గ్రామంలో పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించి, విప్లవ విద్యార్థి నాయకుడైన దుస్సా చేరాలు స్థూపంపై పి.డి.ఎస్.యు. బిగిపిడికిలి జెండా ఎగరవేసి, ఘనంగా నివాళులు అర్పించి, స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు, నరేష్ మాట్లాడుతూ... విద్య రంగ సమస్యలపై, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన ధ్యేయంగా జరిగిన విద్యార్థి ఉద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వ్యవస్థను ప్రైవేటు, కార్పొరేట్, పెట్టుబడిదారులకు అప్పజెప్పడం వలన నేడు విద్య రంగం పూర్తిగా వ్యాపారమయంగా మారి, పేదలకు అందని పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న విద్యా కాషాయకరణ, మతోన్మాద ఫాసిజం వలన దేశ లౌకిక వ్యవస్థ, పౌరుల ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి నేటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నాడని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ మత గణన చేస్తుంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కులగణన చేపడుతు విద్యార్థులను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి గణన చేపట్టి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులంతా విప్లవ విద్యార్థి అమరవీరులైన జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి మారోజు వీరన్న ల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి, ఉచితంగా నాణ్యతతో కూడిన శాస్త్రీయ, సమాన విద్యను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు పైండ్ల యాకయ్య, నాయకులు సురేష్, రాజు, రమేష్, నితిన్, అఖిల్, కృష్ణ, ప్రేమ్ కుమార్, సిద్ధార్థ, శ్వేత, అక్షర, మౌనిక, అఖిల, రమ్య, కావేరి, సంగీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చిన మహనీయుడు ఆజాద్

**ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు**

**వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



భారత దేశంలోని విద్యా వ్యవస్థలో పలు మార్పులు తెచ్చిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ కొనియాడారు. భారతరత్న పురస్కార గ్రహీత కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వసుకుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ హాజరై ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అరుణ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయం అన్నారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్, వారు చేసిన సేవలను కొనియాడారు. ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక రచయితగా, కవిగా, ఉద్యమ నేతగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించారని ఆజాద్ మైనారిటీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా అరుణ గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు చేసిన నాటకాలు, పాడిన పాటలు ఎంతగానో అలరించాయి. అదేవిదంగా వకృత్వం, వ్యాసరచన, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు షిల్డ్ లు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తోటకూరి రాజమణి, మండల విద్యా శాఖ అధికారి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి కేసులో ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చెయాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మల్లారెడ్డి ఆసుపత్రిలో శనివారం నాడు మీడియా జర్నలిస్టుల పై మల్లారెడ్డి ఆసుపత్రి సిబ్బంది బౌన్సర్లు దాడి చెయ్యడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా కండిస్తుందని అలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కేవలం అరెస్టులు సరిపోవని కావున అరెస్టు చేసి జైలుకు పంపాలని నేడు మీడియా మిత్రులతో పాటు పెటబషీర్ భాగ్ డీసీపీని కలిసి సిపిఐ అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది. ఆసుపత్రిలు, కళాశాలలు, పాఠశాలు రక్షణ పేరిట రోగులు, తల్లితండ్రులు భయపడేలా వాటి ఆవరణలో బౌన్సర్లను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,ఏదైనా జరిగితే స్థానిక పోలీసు వారికి చెప్పాల్సింది పోయి వారే చట్టాన్ని చేతిలోకి తీసుకొని భౌతిక దాడులకు దిగుతున్నారని కాబట్టి ఇలాంటి వారిని,వారి యాజమాన్యాలను కూడా అరెస్టు చేసి జైలుకు పంపిస్తే తప్ప నేరస్తులు బయపడేలా లేరని,రెండు ముడు రోజులు పోలీస్ స్టేషన్ లో ఉండటం వల్ల ఎలాంటి భయం ఉండట్లేదని కావున వెంటనే అరెస్టు చెయ్యాల న్నారు. అలాగే స్వయంగా డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మహిళ మరణించిందని ఒప్పుకున్నప్పుడు ఇంకా ఆ యాజమాన్యం, ఆసుపత్రి పై చర్యలు తీసుకోకపోవడం మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం దారుణమని వెంటనే ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ డివిజన్ సమస్యలపై హెచ్ ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్‌బి జి ఏం ప్రభాకర్‌కు వినతి

**కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని ఉన్న సమస్యల గురించి జనరల్ మేనేజర్ హెచ్ ఎండబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి ప్రభాకర్ నీ కలసి వినతి పత్రం ఇచ్చిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, కార్పొరేటర్ మాట్లాడుతూ వివేకానంద నగర్ డివిజన్లో సివరేజ్ లైన్స్, ఈనాడు కాలనీ, విశాల్ టవర్స్, నుండి కూకట్పల్లి స్మశాన వాటిక మెడికల్ సొసైటీ వరకు, వివేకానంద నగర్ కాలనీలో, రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్, కుమ్మరి బస్తీ, వివి నగర్ కాలనీ, అపార్ట్మెంట్స్ లలో తరచుగా మురుగునీరు రోడ్డు మీద పొంగి ప్రవహిస్తుంది కావున వీలైనంత తొందరలో లైన్స్ చేంజ్ చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ కోరారు.



PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
12-11-2024


## ప్రభుత్వం నూతన మీడియా పాలసీని ప్రకటించాలి

**తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగేందర్ మాదిగ**

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:



రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 239 ని రద్దుచేసి నూతన మీడియా పాలసీని ప్రకటించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ కోరారు. సోమవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పౌర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలపై నిర్దిష్టమైన పాలసీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూట్యూబ్ చానల్స్, చిన్న పత్రికలు వాటి స్థితిగతులను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. హెల్త్ కార్డులను అన్ని కార్పోరేట్ ఇతర ప్రైవేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్యను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో అందించాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్ కమిటీలో అన్ని జర్నలిస్టు సంఘాలను భాగస్వామ్యం చేసి వారి సూచనలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులపై దాడులను నిరోధించేందుకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని అన్నారు. జాయింట్ డైరెక్టర్ ను కలిసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, రాష్ట్ర నాయకులు పెండెల సుమన్, బాలకృష్ణ, భాస్కర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## చిరుమర్తికి నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)..



ప్రభాకర్ రావు వస్తే ట్యాపింగ్ కేసులో కీలక విష యాలు వెలుగులోకి వస్తాయని అంతా అనుకున్నారు. అయితే అమెరికాలో ఆయన పెట్టుబడి పెడితే వచ్చే గ్రీన్ కార్డు కోసం ధరఖాస్తు చేసుకున్నారని ఆయన తిరిగి రాకపోవచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పోలీసులు ఆయన గురించి పక్కన పెట్టేసి కేసులో ఉన్న ఇతర ఆధా రాల ప్రకారం రాజకీయ నేతల్ని విచారణకు పిలిపించాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఇంత వరకూ ట్యాపింగ్ కేసులో చిరుమర్తి లింగయ్య పేరు ఎప్పుడూ బయటకు రాలేదు. బిఆర్ఎస్ పెద్దలతో పాటు పలువురు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి.

**మాజీ అదనపు ఎస్పి తిరుపతన్నతో ఫోన్ కాంటాక్ట్ ఉండటంతోనే!**

ఈ కేసులో నిందితుడు మాజీ అదనపు ఎస్పి తిరుపతన్నతో ఫోన్ కాంటాక్ట్ ఉండటంతో జూబ్లీహిల్స్ ఎసిపి ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. చిరుమర్తి లింగయ్య నకిరేకల్ నుంచి2009లో ఎంఎల్ఎగా గెలిచారు. 2010లో తెలంగాణ కోసం రాజీనామా చేసినప్పటికీ స్పీకర్ ఆమోదించలేదు. 2011లో మరోసారి రాజీనామా చేశారు. 2018లో కాంగ్రెస్ నుంచి ఎంఎల్ఎగా గెలిచిన లింగయ్య ఆ తర్వాత బిఆర్ఎస్‌లో చేరారు. ఇదిలా ఉండగా, లింగయ్య విచారణ ఆధారంగా మరికొంత మందిని కూడా పోలీసుల విచారించనున్నారు. మొత్తానికి దర్యాప్తు బృందం తీసుకున్న ఈ నిర్ణయం బిఆర్ఎస్ నేతల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి నోటీసులు ఎవరికి వస్తాయా? అని చర్చ మొదలైంది. మరోవైపు ఈ నోటీసులపై బిఆర్ఎస్ ఇంతవరకు స్పందించలేదు.

## శ్రీశైల బ్రమరాంబికా మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీశైల బ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అనంతరం ఆలయ ప్రధాన ద్వారం వద్ద కార్తీక దీపం వెలిగించిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తూముకుంట చైర్మెన్ రాజేశ్వర్రావు , తులసీరావు, గొట్టిముక్కల బాస్కర్ రావు, రవి రాజు, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, పరిశీలించిన మంత్రి కొండా సురేఖ**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యమైనంత త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న మంత్రి ఒక్కొక్కరిగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు క్యాంప్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రికి వివరించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడి చాలా వరకు సమస్యలను మంత్రి సురేఖ అక్కడికక్కడే పరిష్కరించారు. గతంలో అధికారులకు నివేదించి, పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తులపై ఆరా తీసిన మంత్రి, సంబంధిత అధాకారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, వాటిలో పరిష్కారానికి నోచుకున్నవి, పలు కారణాలతో పెండింగ్ లో వున్న దరఖాస్తులపై మంత్రి సురేఖ ఆరా తీశారు. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి, ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మంత్రి సురేఖ ఓపిగ్గా తమ సమస్యలను విని, పరిష్కారం చూపినందుకు గాను ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమని, ప్రజల సంక్షేమమే పరమావధి అని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ తూర్పులోనూ, హైదరాబాద్ లోనూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో వుంటానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - వైరా



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్, జిల్లా అధికారులను ఆదేశించారు. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన బట్టు రంగయ్య తాను కుష్టు వ్యాధితో బాధపడుతూ గతంలో వికలాంగుల పెన్షన్ పొందానని, ప్రస్తుతం వికలాంగ ధృవీకరణ సర్టిఫికెట్ గడువు ముగిసినందున ఫించన్ రావడం లేదని, తనకు సదరం సర్టిఫికెట్ , ఫించన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిపిఎం చేయూతకు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొణిజర్ల మండలం సాలెబంజర గ్రామానికి చెందిన బి.రాజేశ్వరి ఖమ్మంకు చెందిన శ్రీ జయ వీలాసిని డెవలపర్స్ కన్స్ట్రక్షన్ ఎండి 17 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉందని, ఆ డబ్బులు అడిగితే గిరిజన మహిళనైన తనను ఫోన్ లో తిడుతూ రివాల్వర్ తో చంపుతానని బెదిరిస్తున్నారని, తనకు రక్షణ కల్పించి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ రావలసిన పైకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఏసిపికు రాస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా మండలం గొల్లపూడి గ్రామానికి బోస్ బాబు రెవెన్యూ గ్రామం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను ఆక్రమించి ఎయిర్టెల్ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా, జిల్లా విద్యా శాఖ అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. బోనకల్ మండలం పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన పి. సుమిత్ర సర్వే నెంబర్ 575 లో ప్రభుత్వం సుమారు 40 మందికి అసైన్ పట్టాలు పంపిణీ చేసిందని, అందులో తనకు 2 ఎకరాలు కేటాయించిందని, పట్టా పాస్ పుస్తకం కూడా ఉందని, తన భూమిలో 20 గుంటల భూమిని నాగబోయిన రమాదేవి ఆక్రమించిందని, ఆ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ప్రజావాణి, మైనార్టీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమాల్లో డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ విద్య సంస్కరణ కర్త మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో పాల్గొని 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడు**

**మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గుర్తుగా దేశవ్యాప్తంగా విద్య దినోత్సవంగా జరుపుకుంటారు**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. భారత ప్రభుత్వ విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలను తీర్చిదిద్దిన మహానుభావుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అసలు పేరు మోహియోద్దీన్ అహ్మద్'అబ్దుల్ కలాం అనేది 'బిరుదు, ఆజాద్ అనేది ఆయన 'కలం' పేరు అని వివరించారు. 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు, ఆయన భారత స్వాతంత్ర సమరయోధుల ముఖ్య నాయకులలో ఒక్కడు. అతను ప్రఖ్యాత పండితులు, కవి, అరబిక్ ఇంగ్లీష్ ఉర్దూ హిందీ పర్సన్ బెంగాలి అనేక భాషలో లావణ్య సాధించిన గొప్ప విద్యావేత్త. ఆయన తత్వశాస్త్రం రేఖాగణితం, గణితం, బీజగణితంలో ప్రావీణ్యం సాధించారు. భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తూ దేశ విద్యాసంస్థలలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఆయన భారత చరిత్రలో ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. స్వీయ ఉద్యమం ద్వారా డిష్ ప్రపంచ చరిత్ర రాజకీయాలను నేర్చుకున్నారు. 1912 లో అల్ హిలాల్ అనే వార్త పత్రికను ప్రారంభించారు. స్వాతంత్ర సమర ఉద్యమంలో ఇలాపత్ ఉద్యమం ప్రారంభించి ముస్లింలలో బ్రిటిష్ వ్యతిరేక భావాలను పెంపొదింపచేయడంలో సఫలీకృతుడయ్యాడు. 1940లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులగా ఆజాద్ ఎన్నికయ్యారు. ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలు శిక్షను అనుభవించిన మహనీయుడు అని కొనియాడారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారత ప్రభుత్వ ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ లో ఆజాద్ ను భారత్ ప్లాటో, మీరే కార్వాన్ అని పిలిచేవారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ 1958 ఫిబ్రవరి 22న మరణించారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలు గుర్తుగా ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 11 ను, జాతీయ విద్యా దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి, భారతదేశానికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,భువనగిరి జిల్లా ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ ఇంచార్జ్ అధికారి యాదయ్య , జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జైపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ జగన్ మోహన్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



అబ్దుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066